"పూజకు వేళాయెరా! రంగ పూజకు వేళాయెరా...' గుడి గోడపై కూర్చుని అరచి గోల చేస్తూంది ఆ ఊరి గ్రామ్‌ఫోన్ రికార్డు. పండుగ పనుల హడావిడిలో బిజీ అయిపోయిన అమ్మలక్కలు ఒకర్నొకరు పలకరించుకుంటూ చాలా హుషారుగా తిరుగుతున్నారు.

పొలాల్లో నీటి మడవల తకరారు విచారణలో తీరిగ్గా 'తలమునకలైన లింగమనాయుడి రచ్చబండ పంచాయితీ ఓ వైపైతే, 'వద్దురా శ్రీరామా... మానవ జన్మం... బుద్ధిలేనిది సోమా...' అని బాధపడుతూ (భజన పాడుతూ) వీధుల్లో కలియ తిరుగుతున్న . చెంగమనాయుడి భక్తబృందం మరోవైపు....

'ఎన్ని పండగలొచ్చి ఎంత సందడి తెచ్చినా... నాకీ పని తప్పుతుందా' అన్నట్లు ఎడ్లని తోలుకుని పొలానికి బయలుదేరిన పాలేరుకేసి 'ఒరే కృష్ణా! సాయంత్రం కొంచెం తొందరగా ఇంటికి తగలడ్డా... పరమానందయ్య శిష్యుల కథ సినిమాకి బండి కట్టాలి' అంటూ రంగప్రవేశం చేసిన అన్నపూర్ణమ్మది ఆ ఇంట్లో తొలి సన్నివేశం....

"జేజమ్మా... జేజమ్మా... మనోజ్ వాళ్ళ తాత (అదే చెంగమనాయుడు) ఏం తప్పు చేశాడు. ఎప్పుడూ అదే పాట (భజన) పాడుతూ వుంటాడు' అంటూ చెంగమనాయుడి భజన పాటపై 'పాయింటాఫ్ ఆర్డర్' లేవదీసిన ఆరేళ్ళ తులసిది ఇంకో సన్నివేశం. అంతలో లింగులింగుమంటూ ఫోను. మోసుకొచ్చిన మేటరేంటంటే... 'పండక్కి పుట్టింటికి రావాలి...స్కూటర్ పంపి తీసుకెళ్ళండంటూ' ఆ ఇంటి ఆడపడుచు

# శివపూజ

డాక్టర్ గంగారపు శ్రీధర్

